క్లుప్తంగా

పీఎంజేఏవై కార్డుల పంపిణీ



చల్లపేటలో పీఎంజేఏవై కార్డులు అందజేస్తున్న సర్పంచ్

టెక్కలి: నిరుపేద కుటుంబాలకు నాణ్యమైన వైద్యసేవలు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎంజేఏవై ఆయుష్మాన్‌భవ పథకాలన్ని అమలు చేస్తోంది. దీనికి సంబంధించిన హెల్త్ కార్డులను టెక్కలి మండలం బొప్పాయిపురం పంచాయతీ చల్లపేటలో శనివారం పంపిణీ చేశారు. ఏడాదికి రూ.5 లక్షల వరకు నిర్దేశించిన ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందుకునేలా కార్డులు ఉపయోగపడతాయని సర్పంచ్ మోహన్‌రెడ్డి తెలిపారు.

జిల్లాస్థాయి పోటీలకు మందస విద్యార్థి



కార్తీక్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

మందస: ఉద్దాన ప్రాంతమైన బహడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి కొర్నా కార్తీక్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్–17 పోటీల్లో ఈ అర్హత సాధించాడు. కార్తీక్‌ను హెచ్‌ఎం అంబటి కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు శనివారం అభినందించారు.

బీమా నమోదు వేగవంతం



మాట్లాడుతున్న జేసీఎస్ మండల ఇన్‌చార్జి జయరాం

టెక్కలి రూరల్: ప్రతి సచివాలయం పరిధిలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు బీమా నమోదును వేగవంతం చేయాలని నందిగాం మండలం జేసీఎస్ ఇన్‌చార్జి జద్యాడ జయరాం అన్నారు. శనివారం దిమ్మిడిజోల, కల్లడ, నౌగాం గ్రామాల పరిధిలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశం నిర్వహించి బీమా ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆర్.లక్ష్మీకాంతం, కూర్మారావు, బలరాం స్వామి, నౌగం సర్పంచ్, ఎంపీటీసీలు పుష్య సత్యం, బి.బాలకృష్ణ, పద్మ బుల్లినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేటీఎం ద్వారా 'స్త్రీనిధి' రుణాల చెల్లింపు



మాట్లాడుతున్న స్త్రీనిధి ఏజీఎం సత్యనారాయణ

కంచిలి: స్త్రీనిధి రుణాలు తీసుకున్న స్వయంశక్తి సంఘాలు రుణ చెల్లింపు వాయిదాలను ఇకపై పేటీఎం యాప్ ద్వారానే చెల్లించాలని జిల్లా స్త్రీనిధి ఏజీఎం సత్యనారాయణ సూచించారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయం ఆవరణలో ఏపీఎం పి.ఉమారాణి ఆధ్వర్యంలో వీఓలతో శనివారం సమావేశం నిర్వహించారు. స్త్రీనిధి రుణాలు రికవరీ డిజిటల్ విధానంలో జరగాలన్నారు. సమావేశంలో జిల్లా మేనేజర్ కె.రాము, సీసీలు పాపారావు, కనకమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రగతి పథంలో పంచాయతీలు

టెక్కలి: గ్రామ పంచాయతీలను ప్రగతి వైపు నడిపించేలా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. శనివారం టెక్కలిలో తన కార్యాలయంలో ఈఓపీఆర్‌డీలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వాహణ పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం పూర్తయిన గ్రామ సచివాలయాల నుంచి రూ.40 లక్షల మేర పనులకు ప్రతిపాదనలు పంపించాలన్నారు.

కేజీబీవీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

మందస: కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. సొండిపూడిలో శనివారం వారు మాట్లాడుతూ ఎంటీఎస్ వర్తింపజేయాలని, కొత్త పీజీటీలుగా చేరిన వారికి నోటిఫికేషన్‌లో పొందుపరిచిన విధంగా జీత, భత్యాలు చెల్లించాలని కోరారు. పొజిషన్ ఐడీలు వచ్చిన ఉపాధ్యాయుల జూన్, జూలై జీతాల వ్యవహారంలో ఒక్కో ఎస్టీఓ ఒక్కో విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. అనంతరం సభ్యత్వాలను సేకరించి సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల సుభాష్‌బాబు, ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు, నగిరి కరుణాకర్, వరప్రసాద్, దున్న చంద్రశేఖర్, సీనియర్ నాయకులు కర్రి పాపారావు, హరిశంకర్ పాల్గొన్నారు.

● కాఫీ విత్ క్లాప్‌మిత్ర



స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా మేజరు పంచాయతీ మందసలో శనివారం పారిశుద్ధ్య అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హరిత రాయబారులతో కలిసి కాఫీ విత్ క్లాప్ మిత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు, పంచాయతీరాజ్ విస్తరణాధికారి కె.జయప్రకాశ్, నియోజకవర్గం రిసోర్స్‌పర్సన్ పేరాడ ఆనందరావు, ఎంపీటీసీ కంచిబెహరా, వైఎస్సార్ సీపీ నాయకుడు చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, ఈఓ అన్నెపు వెంకట సత్యనారాయణ, బమ్మిడి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.
- మందస

● కబడ్డీ..కబడ్డీ



ఏపీ స్కూల్ గేమ్స్‌లో భాగంగా శనివారం టెక్కలి మండలం రావివలస జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో నియోజకవర్గ స్థాయిలో అండర్–14, 17 విభాగంలో బాల బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి పోటీలు ప్రారంభించి కాసేపు కబడ్డీ ఆడి అలరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, సర్పంచ్ ఎస్.బాలకృష్ణ, వైస్ ఎంపీపీ ఎం.కిశోర్, ఉప విద్యా శాఖాధికారి జి.పగడాలమ్మ, ఎంఈఓలు డి.తులసీరెడ్డి, డి.చిన్నారావు, హెచ్‌ఎం డి.భారతి తదితరులు పాల్గొన్నారు.
-టెక్కలి

● ఏడు శనివారాల వ్రతం



కవిటి మండలం లోళ్లపుట్టుగలో కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఏడుశనివారాల వ్రతాలు వైభవంగా నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొని ఆరవ వారం వ్రతాలు పూర్తిచేసుకున్నట్టు ప్రధానార్చకులు అప్పలస్వామి, వెంకటరమణస్వామి తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.
- కవిటి

సంక్షేమానికి చిరునామా సీఎం జగన్



గడపగడపలో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

● గడపగడపకు మన ప్రభుత్వంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కవిటి: పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమానికి చిరునామాగా నిలిచారని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. శనివారం కవిటి మండలం డిగొనపపుట్టుగ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఇప్పటి వరకూ వివిధ సంక్షేమ పథకాలను పొందడంలో సాంకేతిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి సమస్యల్ని తక్షణమే పరిష్కరించే దిశగా స్థానిక సచివాలయ సిబ్బందికి సూచనలందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, యూత్ కన్వీనర్ వై.అశోక్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, బెందాళం జయప్రకాష్, ఏఎంసీ మాజీ చైర్మన్ పండి దేవేంద్రమూర్తి, ఏఎంసీ వైస్ చైర్మన్ వై.సీలయ్య, సర్పంచ్ బెందాళం కిరణకుమారి, ఎంపీటీసీ చందాన పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



పథకాల లబ్ధిని వివరిస్తున్న దువ్వాడ వాణి

● వైఎస్సార్ సమన్వయకర్త దువ్వాడ వాణి

సంతబొమ్మాళి: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. దండుగోపాలపురం సచివాలయ పరిధిలో చెట్లతాండ్ర గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవినీతికి తావులేకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్లీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైస్ ఎంపీపీ పి.తులసమ్మ, నక్క చింతామణి, వైఎస్సార్‌సీపీ నాయకులు దువ్వాడ హైందవి, పంగ రామయ్య, రామారావు, ఎం.అప్పారావు, పి.రామకృష్ణ, మార్పు నాగభూషణరావు, కె.సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నూతన కమిటీ



మంత్రిని సత్కరిస్తున్న చైర్మన్, సభ్యులు

కాశీబుగ్గ: రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా గొర్రెల, మేకల పెంపకదారుల సహకార సంఘం నూతనంగా ఏర్పాటైన సందర్భంగా చైర్మన్, సభ్యులు శనివారం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును కలిశారు. పలాసలోని మంత్రి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గొర్రెల, మేకల సహకార సంఘ అధ్యక్షుడు రాపాక చిన్నారావుయాదవ్, సభ్యులు బూర పాపారావు, పైసాక అప్పలస్వామి పాల్గొన్నారు.

బొడ్డపాడు క్రీడాకారులకు అభినందనలు



క్రీడాకారులతో పాఠశాల ఉపాధ్యాయులు

పలాస: జిల్లాస్థాయి స్కూల్‌గేమ్స్‌లో రాణించిన బొడ్డపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు, పాఠశాల పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు శనివారం అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ.వీర్రాజు, ఎస్ఏపీడీసీహెచ్ రఘురామ్‌జీ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్విజ్ పోటీల విజేత గోకర్ణపురం



విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం బేతాళ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో కంచిలి మండలం గోకర్ణపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు విజేతగా నిలిచారు. ద్వితీయ, తృతయ స్థానాల్లో పెద్ద శ్రీరాంపురం, కవిటి గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులు నిలిచారు. వ్యాస రచన పోటీల్లో కోడ కృష్ణవేణి(డొంకూరు), బాకి వర్ష(ఏపీ మోడల్ స్కూల్–రాజపురం), చిత్ర లేఖనం పోటీల్లో హరిప్రసాద్ దొళాయి(కుసుంపురం), పి.అను(లొద్దపుట్టి) తొలి రెండు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఎంఈఓ కురమాన అప్పారావు, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, సర్పంచ్ నర్తు ప్రసాదరావు యాదవ్ బహుమతులు అందజేశారు.

చింతామణికి 'లక్ష'ణమైన కిరీటం



వెండి కిరీటాన్ని బహూకరిస్తున్న బల్లెడ రవీంద్ర దంపతులు

కవిటి: ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం కవిటిలో వెలసిన చింతామణి అమ్మవారికి ప్రగడపుట్టుగకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బల్లెడ రవీంద్ర లక్ష రూపాయలు వెండి కిరీటాన్ని శనివారం వితరణగా అందించారు. కార్యక్రమంలో కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ బెందాళం వెంకటేశ్వరరావు, మధుబాబు, పాండవ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉక్కు కర్మాగారాన్ని రక్షించుకుందాం



కంచిలిలో సీపీఎం బైక్ యాత్ర

కంచిలి: వేలాది మందికి ప్రత్యక్షంగా, లక్షలాది మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సీపీఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు కె.మోహనరావు, సహాయ కార్యదర్శి గోవిందరావు అన్నారు. విశాఖ ఉక్కు రక్షణ యాత్ర పేరిట సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన బైకు యాత్ర శనివారం కంచిలి చేరుకుంది. యాత్రకు స్థానిక వైఎస్సార్ సీపీ నేత ఇప్పిలి కృష్ణారావు సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కప్ప గోపీనాథ్, పిట్ట కృష్ణ, సంగారు లక్ష్మీనారాయణ, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ అందరి బాధ్యత అని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను నిరసిస్తూ చేపట్టిన యాత్ర శనివారం ఇచ్ఛాపురం చేరుకుంది. కార్యక్రమంలో సీపీఎం నాయకులు లక్ష్మీనారాయణ, రైతు సంఘం నాయకులు కె.గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కుట్రపూరితంగా కేసులు బనాయించారు



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి

ఇచ్ఛాపురం: తమపై కుట్రపూరితంగా అక్రమ కేసులు బనాయించారని, అయినప్పటికీ తాము నిర్దోషులమని కోర్టు తీర్పునిస్తూ కేసు కొట్టి వేసిందని ఇచ్ఛాపురం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, లాబాల శంకర్‌సాహు అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ 2017 జూలై 4న తామిద్దరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి మామూళ్లు ఇవ్వమని బెదిరించి విధులకు ఆటంకం కలిగించినట్లు ఇచ్ఛాపురం సబ్ రిజిస్ట్రార్ గురుగుబెల్లి రాజులు అక్రమంగా కేసు పెట్టారని, ఈ అక్రమ కేసుకు అప్పటి ఎస్ఐ మంగరాజు సహకరించారని గుర్తు చేశారు. కోర్టులో తమ తరపున న్యాయవాది ఎస్.విశ్వనాథం వాదించగా తమను నిర్దోషులుగా పేర్కొంటూ తీర్పు వెలువడిందన్నారు. ఇన్నాళ్లు మానసిక క్షోభకు గురిచేసిన వారిపై పరువు నష్టం కేసు వేస్తామని చెప్పారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన అధికారులు

టెక్కలి: టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్‌ను డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ, ఈఓపీఆర్‌డీ మల్లేశ్వరరావు, ఇతర పంచాయతీ అధికారులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పలు పంచాయతీ అంశాలను సబ్ కలెక్టర్ తెలుసుకున్నారు.

తప్పుడు కథనాలు బాధాకరం

టెక్కలి: కోట్లాది రూపాయల ప్రజాధనం కాజేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుపై కొన్ని పత్రికలు రాస్తున్న కథనాలు హేయనీయంగా ఉన్నాయని మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జి.వి.రెడ్డి మాస్టారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు తన హయాంలో వేలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేయడంతో అరెస్టయ్యారని, అయితే కొన్ని పత్రికలు చంద్రబాబుకు మద్దతుగా కథనాలు రాయడం తగదన్నారు.

ఉద్యమాల వేగుచుక్క చంద్రమ్మ



నివాళులు అర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

టెక్కలి: ఉద్యమాల వేగుచుక్క పైల చంద్రమ్మ అని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. శనివారం టెక్కలిలో కామ్రేడ్ పైల చంద్రమ్మ 3వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వివిధ విప్లవ గీతాలతో చంద్రమ్మకు నివాళులు అర్పించారు.కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు కోత ధర్మారావు, అరుణోదయ రాష్ట్ర నాయకులు భీమశంకర్, సోమేశ్వరరావు, ఎస్.రామారావు, ఐఎఫ్‌టీయూ నాయకులు వీరాస్వామి, ఏఐకెఎంఎస్ నాయకులు బి.కూర్మారావు, భీమారావు, బంగ్లాకుమార్, బి.ఈశ్వరమ్మ, ఎం.వినోద్‌కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మందస: ఐసీడీఎస్ మందస ప్రాజెక్టు పరిధిలో హరిపురం–4, దున్నవూరు పంచాయతీ గెడ్డవూరు అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి హెల్పర్ల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు పీఓ కె.వసుంధరాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

వజ్రపుకొత్తూరు/కాశీబుగ్గ: పూడి జగన్నాధపురం పంచాయతీ పూడిలంక(ఓసీ), పలాస మండలం సున్నాదేవి(ఓసీ, ఈడబ్ల్యూఎస్) అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ శార్వాణి తెలిపారు.

కంచిలి/సోంపేట: జెన్నాగాయిలో అంగన్వాడీ కార్యకర్త, జె.భైరిపురంలో ఆయా, సోంపేట మండలంలో పలాసపురం–2లో ఆయా, బారువ–2, పాలవలస–1, ఎం.జి.పురంలో కార్యకర్తల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పీఓ సీహెచ్. ఇందిర తెలిపారు.

నిరుపేదలకు ఆర్థిక సాయం



వజ్రపుకొత్తూరు: గర్తం వానిపేటకు చెందిన గర్తం కోదండరావు ఇటీవల మెదడు సంబంధిత వ్యాధితో మృతిచెందడంతో ఆయన భార్య సంతోషికి శనివారం ఉద్దానం హెల్పింగ్ సొసైటీ ప్రతినిధులు రూ.10 వేలు సాయం అందించారు. ఆమె ఇద్దరు కుమార్తెలకు పోస్టాఫీసులో ఆర్‌డీ చేయించారు. కార్యక్రమంలో ఉద్దానం హెల్పింగ్ సొసైటీ ప్రతినిధులు నగేష్, చంద్రశేఖర్, వాసు, సంతోష్, జోగారావు, రేవతీపతి, రాజు పాల్గొన్నారు.

పేర్లు పున:ర్నిర్ధారణ

నేను అనగా బైపల్లి హేమలత W/o ధనరాజు, బైపల్లి గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, నేను విశాఖపట్నం పాస్‌పోర్ట్ ఆఫీసు నుంచి పాస్‌పోర్ట్ పొందియున్నాను. సదరు పాస్‌పోర్ట్ నెంబరు Z7257524 సదరు పాస్ పోర్ట్‌లో మా అమ్మనాన్న యొక్క పేర్లు తప్పుగా నమోదు అయినవి అసలైనవి మా నాన్న గారు పేరుగా అదిప్ప పట్టరాజు , ఆధార్ నెం. 516137171653, మా అమ్మగారి పేరుగా అర్జాల పోలమ్మగా ఆధార్ నెం 239082911323గా పునఃర్నిర్ధారణ చేయుటకు మాకు గాని మా కుటుంబ సభ్యులకు ఎటువంటి అభ్యంతరాలు లేవు.

జయజయ శుభకర వినాయక!

టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల వ్యాప్తంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. పలుచోట్ల భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం అన్న సమారాధనలు ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం నిమజ్జనోత్సవాలలో యువత సందడి చేస్తున్నారు.
– సాక్షి నెట్‌వర్క్



కాశీబుగ్గ:కోవెలవీధిలో అన్నదానం



వజ్రపుకొత్తూరు: పూండి-గోవిందపురంలో అన్నదానం



కంచిలి: పెద్దకొజ్జిరియాలో రూ.75 వేలకు లడ్డూను దక్కించుకున్న పొందల జయకృష్ణ



టెక్కలి: ఎన్‌టీఆర్ కాలనీ 17వ లైన్‌లో దీపారాధన



కోటబొమ్మాళి: బజారువీధిలో వినాయక విగ్రహం వద్ద అల్పాహారం



ఇచ్ఛాపురం: గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న భక్తులు



కంచిలి: మఠం కంచిలిలో దీపారాధన



సోంపేట: తాళభద్రలో నిమజ్జనానికి సిద్ధమవుతున్న వినాయకుడు

తక్షణ సాయం అందజేత

సంతబొమ్మాళి: నౌపడ గ్రామానికి చెందిన దుక్క రూప మృతి చెందడంతో నామిని భవానీకి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద శనివారం రూ.10వేలను సర్పంచ్ పిలక బృందాదేవి అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పి.రవికుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవి, యు.ఉమాపతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పలాస: మండలంలోని బొడ్డపాడుకు చెందిన ప్రముఖ జానపద కళాకారుడు పోతనపల్లి నాగు ఇటీవల మృతి చెందడంతో కుటుంబీకులకు శనివారం వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తామాడ మదన్, ఎంపీటీసీ మద్దిల పాపారావు, పార్టీ పంచాయతీ అధ్యక్షుడు ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

సోంపేట: రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కోరారు. ఈ మేరకు తహశీల్దార్ సత్యనారాయణకు శనివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘాల ప్రతినిధులు లండ బాబూరావు, ఎస్.చాణక్య, ఎన్.మోహనరావు, రమేష్ పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.